

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 30, ఆగస్టు 2025 పేజీలు - 8








# బాలికల హాస్టల్లో ఏసీబీ రైడ్

- హాస్టల్‌లో 9 మంది రికార్డులో 40 మంది
- కాసుల కక్కుర్తితో ఇలాంటి పని
- అధికారులను తప్పుతోవ పట్టించిన వార్డెన్
- రికార్డులు తనిఖీ చేసిన అధికారులు
- అపరిశుభ్రంగా వండుతున్న వంటలు
- పూర్తి స్థాయిలో నివేదికను అందిస్తామన్న ఏసీబీ అధికారులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : కంచె చెను మేసింది అన్న చందంగా వ్యవహారిస్తున్నరు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట షెడ్యూల్ కులాల బాలికల హాస్టల్ వార్డెన్ రాజాలు బాయ్. ప్రభుత్వం నుంచి బాలికల వసతి గృహానికి అనేక పథకాలు అందించి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే ఇలాంటి వార్డెన్ ల వల్ల ప్రభుత్వం పై, అధికారులపై నమ్మకం సన్నగిల్లిపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 9 మంది హాస్టల్ ఉంటే రికార్డులలో మాత్రం 40 మంది పేర్లను రాయడం ముక్కున వేలు వేసుకునే పని చేసింది ఈ వార్డెన్. కాసుల కక్కుర్తి కోసం ఇలా అడ్డదారులు తొక్కి డబ్బులు సంపాదించాలని ముఖ్య ఉద్దేశ్యంతో విద్యార్థుల హాజరు పట్టికలో 31 మంది బాలికల పేర్లను నమోదు చేశారని తెలిపారు. డిఎస్పీ జగదీష్ చందర్. పేద పిల్లల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం అందిస్తున్న పేద పిల్లల నోటికాడికుడు పక్కదారిన సొమ్ము చేసుకుంటున్న ఇలాంటి అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేద విద్యార్థినిలకు న్యాయం చేసి వసతి గృహంలో నాణ్యమైన భోజనం అందించాలని సరైన వసతులు కల్పించాలని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రైడింగ్ లో పాల్గొన్న అధికారులు. ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి నిమ్మల శివశంకర్ రెడ్డి, మెట్రో లాజి అధికారి వల్లపు శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి, బి కిషన్ ఇన్స్పెక్టర్ ఏసీబీ, వెంకట్రావు ఇన్స్‌పెక్టర్ ఏసీబీ, చింతపల్లి రేణుక డబ్ల్యూ. పి.ఎస్ నల్గొండ, ధర్మారపు రజిత డబ్ల్యూపిఎస్ నల్గొండ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్ డిసెంబర్ లోగా పూర్తి చేయాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాఫోటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





***నల్గొండ జిల్లా బ్యూరో***

నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌ను డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం అయన పాత కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనంలో పూర్తిగా రెవెన్యూ విభాగం, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల ఛాంబర్లు, మంత్రి ఛాంబర్, ఉండేలా ఏర్పాటు చేయాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా జిల్లాలోని అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను పాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ ను ఫాల్ సీలింగ్, ఎల్ఈడి స్క్రీన్లు, అన్ని సౌకర్యాలతో నిర్మించాలని చెప్పారు. కొత్త కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ అంచనాలను ఎట్టి పరిస్థితులలో మార్చకూడదని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్‌ను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ఇవ్వాలని, కార్యాలయ భవనం మొత్తాన్ని జూన్ 2 నాటికి పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి నిలపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు. నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ నిర్మాణం ఆయా జిల్లాలలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలభవనాల కన్నా బాగుండాలని అన్నారు. ఈ కార్యాలయం మొత్తం పూర్తి అయితే బయట ఉన్న డిఈఓ, డిఎంహెచ్ఓ కార్యాలయాలను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ దర్గా గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్ల నిర్మాణ పనుల పై ఆర్అండ్‌బి అధికారులతో సమీక్షించారు. రెండు గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్లకు సంబంధించి ఇప్పటివరకు 5 కిలోమీటర్ల రోడ్డు పూర్తయిందని ఆర్అండ్‌బి అధికారులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఘాట్ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్అండ్‌బి సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కాంట్రాక్టర్ రామ్ ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సమరం సందడి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సవరణపై ప్రకటన విడుదల చేయడంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసి ఏడాదిన్నర కాలం దాటడంతో ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఔత్సాహిక నాయకులు ఎదురుచూస్తున్నారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల సవరణపై ప్రకటన విడుదల కావడంతో త్వరలో ఎన్నికలు జరగుతాయన్న ప్రచారం జోరందుకుంది.గత ఫిబ్రవరిలోనే పంచాయతీ,వార్డుల వారీగా ఓటరు జాబితాలను ప్రకటించారు. ఇటీవల మళ్లీ ఆదేశాలు రావడంతో జిల్లాలోని మండలాల వారీగా కొత్తగా జాబితా రూపొందించారు.

***ఓటరు జాబితా సవరణ ఇలా...***

- ఈ నెల 28న గురువారం సర్పంచి, వార్డు సభ్యులు, పోలింగ్ కేంద్రాల వివరాలు గ్రామాల్లో, మండల పరిషత్తు కార్యాలయాల్లో ప్రదర్శించారు. అదే విధంగా ఓటరు జాబితా వివరాలు సైతం వార్డుల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచారు.
- నేడు జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకుల సమావేశం ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాపై చర్చిస్తారు. వీటితో పాటు జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల చేస్తారు.

## గణేష్ విగ్రహాల నిమజ్జనం కొరకు

# 14వ మైలు ఎడమ కాలువను సందర్శించిన అధికారులు



హాలియా, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఐఏఎస్, మిర్యాలగూడ ఎస్‌డిపిఓ రాజశేఖర రాజు 14వ మైలు ఎడమ కాలువ, అలీనగర్ ప్రాంతాన్ని సందర్శించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా చేయవలసిన అవసరమైన

మిగతా 3లో

సూర్య



# రేపు మందకృష్ణ మాదిగ కోదాడకు రాక



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేసూ చిలుకూరు మండలంలోని అన్ని గ్రామాల వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలు వికలాంగులను అందరిని చైతన్య పరుస్తూ శుక్రవారం కొండా పురం గ్రామంలో అవగాహన సదస్సు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ జిల్లా నాయకులు మాదిగలు మాట్లాడుతూ ఈనెల 31న ఆదివారం ఉదయం 10 గంటలకు కోదాడ ఆర్‌ఎస్పి ఫంక్షన్ హాల్‌లో కోదాడ నియోజకవర్గం సన్నాహ సదస్సుకు ముఖ్య అతిథి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు నెలకు 2000 పెన్షన్ను 4000 పెంచుతామని అలాగే వికలాంగులకు 4000ను 6000 రూపాయలు పెంచుతామని అలాగే కండరాల క్షీణతవారికి 15000 రూపాయలు హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న పెన్షన్ గురించి పూర్తిగా మర్చిపోయిందని ఈ ప్రభుత్వం అలాగే ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ నోరు విప్పటం లేదని వారు అన్నారు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ శ్రీ మందకృష్ణ మాదిగ ఈ నెల 31న కోదాడకు వస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార మండల అధికార ప్రతినిధి గద్దల వీరబాబు మాదిగ మేరీగ వీరబాబు మాదిగ బచ్చల ప్రమీల మేరీగ చుక్కమ్మ కళావతి సాయమ్మ శాంతమ్మ బిక్షం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని

# మండల అధికారులకు వినతి

### – గట్టుప్పల బిజెపి మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప

మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గట్టుప్పల బిజెపి మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గట్టుప్పల మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై మండల తహసీల్దార్ సామ రాములు, మండల అభివృద్ధి అధికారీ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ మండల కేంద్రం నుండి గ్రామాలకు లింకు రోడ్లను వేయాలని కోరారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను బాగుచేయాలనీ, పారిశుధ్యం లోపించడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉందని ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే వీధి కుక్కలు నివారణ మరియు వీధి దీపాలు నిర్వహణ పై దృష్టి సారించి వెలిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఉపాధ్యక్షులు కంపే దుర్గయ్య, ఉపాధ్యక్షులు జంపాల సుధాకర్, ఏలే మారయ్య ప్రధాన కార్యదర్శిలు ఇడం రాజు, నాగులగాని శ్రీనివాసులు, రాపోలు మార్కండేయ, పగిల్ల శ్రీను, కుండే శ్రీశైలం, కార్యదర్శి మదగాని బిక్షం, ఎంగిలి ప్రవీణ్, మాదగాని రాజు, బొట్ట సైదులు, బోయపల్లి లోగి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన ఆముదల రమేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం సామాజిక వేత్త,జెల్ల ఫౌండేషన్ చైర్మన్ జెల్ల పరమేష్ గౌడ్ పరామర్శించి,జెల్ల ఫౌండేషన్ తరుపున రూ.5 వేలు, 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో జెల్ల యూవసేన సభ్యులు జెల్ల కర్ణాకర్,కొత్తపల్లి ప్రసాద్,ఓరుగంటి నాగరాజు,రంగ బాలనర్సు, ఎండీ యాకుబ్ తదితరులు ఉన్నారు.


# గిడుగు వెంకట రామమూర్తి సేవలు చిరస్మరణీయం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద గిడుగు వెంకట రామమూర్తి 162 వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు భాషను భాహ్య ప్రపంచానికి చాటి చెప్పిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు చేతరాశి వెంకన్న, శ్రీరామ్ మురళి కృష్ణ, కూతాడి అంజయ్య, బోడ భాస్కర్, చిలకమర్రి రాకేష్, కె.జనార్ధన్, ఎర్రవెల్లి మహేష్, దేవసరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాయినాధుని దర్శించుకున్న కోదండ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి చింతపల్లి సాయిబాబాని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోదండ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, మేమెంటో అందజేశారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు. సాయి ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, కోదండ రెడ్డి కుటుంబ సభ్యులు, గోవింద్ గిరి తదితరులు ఉన్నారు.



# మేలు రకం పశుగ్రాసాలతో అధిక పాల ఉత్పత్తి



రాజపేట, మేజర్‌న్యూస్ : మేలు రకమైన పశుగ్రాసాలతోనే రైతులు అధిక పాల ఉత్పత్తి సాధించవచ్చని మండలం పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి తెలిపారు.శుక్రవారం రాజపేట మదర్ డైరీ మిల్క్ సొసైటీ భవనంలో ఫీడ్ బజార్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడిపశువులు పోషించే రైతులు విరివిగా పశుగ్రాసాలు సాగు చేసుకోవాలని, అదేవిధంగా పప్పు జాతి పశు గ్రాసాలు సాగు చేయడం వలన పాడి పశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పాలతో పాటు వెన్న శాతం పెరుగుతుందన్నరు.పప్పు జాతి పశుగ్రాసాలు అయిన దశరథ గడ్డి స్టైల్లో లేసర్న్, మునగ, స్వీట్ పొటాటో వంటి పప్పు జాతి పశుగ్రాసాలు పెంచుకోవాలని, పశువులకు రెండు బై మూడు వంతు గడ్డి జాతి పశుగ్రాసాలను, ఒకటి బై మూడో వంతు పప్పు జాతి పశుగ్రాసాలను పశువులకు అందించాలని, ఇలా చేయడం వలన దాన ఖర్చు తగ్గి పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నరు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మేనేజర్ శేఖర్, మిల్క్ సొసైటీ చైర్మన్ భాస్కర్, ఉపేందర్, సట్టు తిరుమలేష్, జశ్వంత్, వేణు, మదర్ డైరీ వెటర్నరీ అసిస్టెంట్ కాకల్ల ఉదయ్, పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, సూపర్ వైజర్ రాములు, పాడి రైతులు పాల్గొన్నారు.

### ఏయిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లే సర్వీస్ రోడ్‌లో

# నిల్వ ఉన్న నీళ్లను వెంటనే తొలగించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి



బీబీనగర్, మేజర్,న్యూస్: ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి వెళ్లే సర్వీస్ రోడ్డులో నీళ్లు నిల్వ ఉండడం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వెంటనే నీళ్లను తొలగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నిల్వ ఉన్న నీటిలో నిలబడి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅటు ఎయిమ్స్ వైపు,ఇటు రంగపురం వైపు సర్వీసు రోడ్డు ఎత్తు ఉండటం వలన నీళ్లు నిల్వ ఉన్నచోట డౌన్ కావడంతో ఇక్కడ నీళ్లు నిలుస్తున్నాయని అన్నారు.వర్షం పడ్డ ప్రతిసారి రవాణాకు అంతరాయం కలుతుందని,దీనికి శాశ్వత పరిష్కారం కోసం చ ర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.రోడ్డు నిర్మాణం సమయంలో సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న పొలంలోకి నీళ్లు వెళ్లేవని ఇప్పుడు సీర్వస్ రోడ్డు వెంట హోటల్స్,షాప్స్ ఇతర దుకాణాలు ఏర్పడడంతో నీళ్లు పొలాల్లోకి వె ళ్లలేక ఇక్కడే నిల్వ ఉంటున్నాయని దీంతో పాదచరులకు,వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.వెంటనే సంబంధిత అధికారులు నీళ్లను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలోసిపిఎ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,శివగల్ల బాలయ్య,సుగుణమ్మ,నరసింహ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# గణేష్ మండపం వద్ద విద్యుదా ఘాతంతో బాలుడు మృతి

## గణేష్ మండపం వద్ద అప శృతి అందరూ ఆవేదన





హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మండలంలోని అనుముల గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద విద్యుదాఘాతంతో బాలుడు మణికంఠ 11 సంవత్సరములు, ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు పట్టుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, తల్లిదండ్రులు తమ కుమారునికి నూరేళ్లు నిండిపోయాయని ఏడుస్తుంటే అందరూ కన్నీరు మున్నీరై ఓదార్చారు, సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్‌లు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంపై వివరాల అడిగి తెలుసుకోవడం జరిగినది.

### డిపాజిట్ చేయడానికి వచ్చిన వ్యక్తి...

# దృష్టి మళ్లించి డబ్బులు దొంగిలించిన ఐదుగురు నిందితుల అరెస్ట్

## డీఎస్పీ కే.శివరాం రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*



బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేయడానికి వచ్చిన నాగరాజు దృష్టిని మళ్లించి 2 లక్షల 50 వేలు దొంగిలించిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు నల్గొండ డి.ఎస్.పి కె.శివరాంరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నందు గోల్డ్ లోన్ క్లియర్ చేయడానికి మూడు లక్షల రూపాయలు నగదు కవర్లు పట్టుకొని బ్యాంకుకు వచ్చి ఒక చేతిలో ఒక కవర్ పట్టుకొని మరొక చేతిలో ఓచర్ రాస్తుండగా గుర్తుతెలియని నలుగురు మహిళలు బ్యాంకు లోపలకొచ్చి వెనకాల ఉండి అతని చేతిలో కవర్ను బ్లేడుతో కట్ చేసి అందులో ఉన్న రెండు లక్షల 50 వేలు దొంగతనం చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు. విలేకరుల సమావేశంలో నగరికల్ సిఐ ఎన్.వెంకటేష్, ఎస్ఐలు లచ్చిరెడ్డి, కృష్ణ చారి సిబ్బంది వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ మైలు ఎడమ కాలువను సందర్శించిన అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా, సురక్షితంగా, శాంతియుతంగా జరిగేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్ రెడ్డి,ఎస్ఐ హాలియా సాయి ప్రశాంత్ మున్సిపాలిటీ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా దినోత్సవ వేడుకలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : జాతీయ భారత ప్రముఖ హాకీ క్రీడాకారుని ధ్యాన్ చంద్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతదేశానికి హాకీ క్రీడలో తను చేసిన సేవలకు గుర్తుగా అతని జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా భారత ప్రభుత్వం 2012 నుండి జరుగుతుందని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ కీర్తిని చాటి చెప్పాడని, ఆటల వల్ల వినోదంతో పాటు శారీరక మానసిక రుగ్మతలను దగ్గరికి రాకుండా ఉంటాయని అన్నారు. విద్యార్థులకు క్రీడల వల్ల ఉన్నత ఉద్యోగాలు కూడా సంపాదించుకోవచ్చు అని, విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి విద్యార్థికి అవసరమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు.

**తుర్కపల్లి :** ధ్యాన్ చంద్ క్రీడను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని,ఆటలలో మెడల్




ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తేచ్చిన వన్నెలను గుర్తుచేస్తూ కొనియాడారు. ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, పాల్గొన్నారు.

**చండూరు :** మండల కేంద్రంలోని స్థానిక మరి నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల




యందు జాతీయ క్రీడా దినోత్సవం అని ఘనంగా జరుపుకున్నారు. మేజర్ ధ్యాన్చంద్ హాకీ మాంత్రికుడు ఆయన పుట్టినరోజు సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత, ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ధ్యాన్చంద్ హాకీ మాంత్రికుడు గురించి ఆయ జీవిత చరిత్ర గురించి కొన్ని విషయాలను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించి జిల్లా రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీటి పాలకూరి గణేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

**త్రినిటి పాఠశాలలో :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని త్రినిటి పాఠశాలలో మేజర్



ద్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఆయన చిత్ర పటానికి పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయురాలు కెవిబి కృష్ణ రావు, డాక్టర్ ఉజ్జిని మంజుల పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. విద్యార్థులను క్రీడలల్లో తీర్చిదిద్దుతున్న వ్యాయమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణరావు మాట్లాడుతూ ద్యాన్ చంద్ దేశానికి ఎంతో సేవా చేశారని, ఓలంపిక్స్‌లో భారత జెండాను ఎగరవేశారని విద్యార్థులకు తెలిపారు. క్రీడాకారులందరు ఆయనను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో మరింత రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు కిరణ్, వెంకటేష్, గోపాల్, నరేష్, చందర్, గోవింద్, అరుణ, స్వరూప, స్వాతి, ఇందు, మంజుల, విద్యార్థులు పాల్గోన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో మేజర్ ద్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల ఆవరణంలో ఆయన చిత్ర పటానికి మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు బి.మహేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా బి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ద్యాన్ చంద్ క్రీడల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ దేశం గర్వించేలా బంగారు పథకాలు సాధించి ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలిచారని ఆయన స్పూర్తితో ఆటల్లో నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరుతూ శుక్రవారం గ్రామ కార్యదర్శికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు గ్రామపం చాయతీ మేజర్ అయినప్పటికీ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. గ్రామంలోని అన్ని వార్డులలో మురికి కాల్వలు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న సమస్య లను గుర్తించి వెంటనే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా రజక కాలనీలో, ఒకటి, రెండు వార్డులలో కృష్ణా జలాలు రాకపోవడంతో ఆ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిదంగా మునుగోడు నుండి కచలాపురం, పలివెల, సర్వేల్, గుడిమల్కాపురం వరకు డబల్ రోడ్డు నిర్మాణం నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చిట్యాల రోడ్డు నుండి మడేల్ గుడి పక్కన నుండి చౌటుప్పల్ రోడ్డుకు బైపాస్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తే మండల పరిషత్ కార్యాలయమును ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట రాజు, గణేష్, వంశీ, శ్రీకాంత్, అయితగోని వెంకన్న, పాలంచి సైదులు, రాములు తదితరులు ఉన్నారు.

# నేడే అన్ని రాజకీయ పార్టీల సమావేశం

## ఎంపీడీవో సుజాత

చింతపల్లి, మేజర్‌న్యూస్ : రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల వార్డువారి ముసాయిదా, ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లపై మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎంపీడీవో సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.

# బొజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్,గణేష్ నగర్ 8వ వార్డులో వినాయక చవితి శుభ సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమానికి ప్రకాష్ నగర్, గణేష్‌నగర్ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ అన్నదాన మహా ప్రసాదం కార్యక్రమానికి బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ప్రకాష్ నగర్ వివేకానంద ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణనాథుడికి 21 కేజీల లడ్డు ప్రసాదాని కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి సమర్పించడం జరిగింది.కార్యక్రమంలో చక్రి యువసేన ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, భక్తులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**కోదాడ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు శుక్రవారం పట్టణం



లోని పలు మండపాల వద్ద మహిళలతో కుంకుమ పూజలు నిర్వహించారు. గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద మహిళలకు కుంకుమ పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. అనంతరం తీర్థప్ర సాదాలు అందించారు. గణేష్ మండపం వద్ద రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతు లు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలకు పూజ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్రసాని మహేష్ రెడ్డి పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.



**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో గత మూడు రోజుల నుంచి గణపతికే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాలలో మండపాల వద్ద నిర్వాహకులు పోలీసు నిబంధనల ప్రకారం భారీ ఏర్పాట్లు చేశారు. గోడుకొండ్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అధ్యక్షుడు పాలకుర్ల కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు బాధపెల్లి లాలూ గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల ఎట్టయ్య గౌడ్, కార్యదర్శి మోతాళ మహేష్ గౌడ్, నెంబర్ అల్వాల మనోహర్ గౌడ్, బాదపల్లి శ్రీకాంత్ గౌడ్, లగ్గాని ఇదయ్య గౌడ్, గ్రామ పెద్దలు బిఆర్ఎస్ నాయకులు బి.నిరంజన్ గౌడ్, కృష్ణ గౌడ్, పూజారి ప్రవీణ్ శర్మ తదితరులు ఉన్నారు. అదేవిధంగా గత మూడు రోజులుగా మాల్ వీటి నగర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చింతపల్లి మండల కేంద్రంలో బీసీ కాలనీ, డాగ్ బంగ్లా, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనపయ్యకు ఘనంగా పూజ నిర్వహిస్తున్నారు. తక్కలపల్లి, కురుమేడు, పోలేపల్లి రాంనగర్, గొల్లపల్లి, వెంకటం పేట, ప్రశాంతి పురి తండా, రోటిగడ్డ తండా గ్రామాలలో ప్రజలు నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. మాల్ వీటి నగర్‌లోని రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. నాయకులు మాస భాస్కర్, క్రాంతి, అసోసియేషన్ సభ్యులు, పూజారి పాండియన్ తదితరులు ఉన్నారు. గోడకొండ్ల వివిధ వార్డులలో ఘనపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షుడు మల్లోజు జగన్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా రచ్చబండ దగ్గర పూజలు నిర్వహించారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో గల గణేష్‌నగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం మూడవరోజు కొనసాగాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయస్వామివారికి అర్చకులచే ఉదయం, సాయంత్ర వేళ్లలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అంద చేయడం జరిగింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్ర పూజలు

## కొండచుట్టు గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు, స్థానికులు సామూహిక గిరి ప్రదక్షిణ చేశారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువ జామునే స్వయంభువులను కొలిచిన అర్చకులు ప్రధానాలయములో స్వామి అమ్మవార్లకు అష్టోత్తర శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. ముందుగా 108 కలశాలకు పూజలు నిర్వహించారు. పంచసూక్త పఠనంతో హెూమం నిర్వహించి ఉత్సవ మూర్తులను, ప్రతిష్ఠ అలంకార మూర్తులను అభిషేకించారు. తులసీ దళాలతో సహస్ర నామార్చనలు జరిపారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు, స్థానికులు వేకువ జామునే కొండ చుట్టూ గిరి ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను రథసేవలో తీర్చిదిద్ది ప్రధానాలయం మండపంలో ఊరేగించనున్నారు.

# నేషనల్ స్పోర్ట్స్ డే

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ లో సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ మారినేని తానయ్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమల జ్యోతి ప్రజ్వలన చేసి ధ్యాన్ చంద్ ఫోటోకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయుడు దేవినేని కృష్ణారావు ధ్యాన్ చంద్ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. హాకీ బాలును అదుపు చేయడంలో బాగా నైపుణ్యం కలిగిన వారని, ఒలంపిక్స్‌లో 3 స్వర్ణ పథకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు మోత్కూర్ యాదయ్య, ఎండి చాంద్ పాషా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# తీపి నారింజల తోటల పరిశీలన



నిడమనూరు, మేజర్‌న్యూస్ : నిడమనూరు మండల పరిధిలో ఎర్రబెల్లి, గుంటిపల్లి గ్రామాలలో తీపి నారింజ తోటలను తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ చైర్మన్, సభ్యులు శుక్రవారం పరిశీలించారు. కమిటీ సభ్యులు తీపి నారింజ తోటలను క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతులతో సంభాషించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల రైతుల సంక్షేమం కోసం విధానాలను రూపొందించడంలో మరియు చర్యలు తీసుకోవడంలో వ్యవసాయంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడంలో ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి ఈ కమిషన్ ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, నూకల వెంకట్ రెడ్డి, ఎడవల్లి వల్లబ్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, మన్నేమ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వైద్యుల పై కఠిన చర్యలు




కోదాడ, మేజర్‌న్యూస్ : అర్హతలు లేకుండా నకిలీ వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్ హెచ్చరించారు. గతంలో వైద్యాధికారులు చేసిన తనిఖీలలో భాగంగా అర్హత లేకుండా కోదాడ పట్టణంలో లక్ష్మీ నవీన్ హాస్పిటల్‌లో ఎండి పిజీషియన్ పి.నవీన్ కుమార్ నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, పలుమార్లు నోటీసు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో నేటికీ అలాగే నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించి శుక్రవారం సూర్యాపేట జిల్లా వైద్యాధికారి నవీన్ లక్ష్మీ నవీన్ హాస్పిటల్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్‌ను తక్షణం రద్దు చేస్తున్నట్లు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రకటించారు.

# ఆశా వర్కర్ల డిమాండ్‌లను నెరవేర్చాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : తమ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటో తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి, ధర్నా చేయనున్నట్లు ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటీయు) చిట్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగుల జయమ్మ, పోశబోయిన సైదమ్మలు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఈసం వెంకటేశ్వర్లుకు శుక్రవారం వారు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యస్.పుష్పలత, నీరజ, బాగ్యమ్మ, రేణుక, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా సకాలంలో అందించాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలలోని రైతులకు యూరియా సకాలంలో అందించాలని మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో రైతులకు యూరియా సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నకు యూరియా దొరకని పరిస్థితి నెలకొంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందాయని మండిపడ్డారు. గ్రామాలలో ప్రస్తుతం వరి, పత్తి సాగు చేసిన రైతన్నకు యూరియా దొరకకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. యూరియా కొరత కారణంగా రైతులు పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని ఆరోపించారు.తక్షణమే ప్రభుత్వాలు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఉజ్జిని. అంజలరావు, కొలుకులపల్లి కొండల్, వెంకటయ్య, శ్రీశైలం, శేఖరాచారి, నరసింహ, రామకృష్ణ పాల్గొన్నారు.

**చిట్యాల :** రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో చిట్యాల తాహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన వరి, పత్తి పంటలకు యూరియా కొరత మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగె సైదులు, మండల కార్యదర్శి ఎం.డి.అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్.కె.షరీఫ్, మండల నాయకులు బాలరాజు, గుండాల సత్తయ్య, పశువుల దేవేందర్, పెండ్యాల శంకర్, నరసింహ, యుగంధర్ రెడ్డి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** యూరియా అందించే బాధ్యత కేంద్రానిదే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం అన్నారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేసి కేంద్ర ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ నేలపట్ల నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయ రంగం పై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆరుగాళ్ళం కష్టపడి పండిస్తున్న పంటకు సరైన ఎరువులు యూరియా అందుబాటులో లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం చొరవ తీసుకొని వ్యవసాయ పరపతి సంఘాలలో రైతులకు సరిపడా అడుగు మందులు, యూరియాలను నిల్వ ఉంచాలని, ప్రతి రైతుకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీరుపారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.లాలు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, మాజీ జెడ్పిటిసి కోసుకొండ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు వి.వెంకన్న, బి. మల్లమ్మ, దుబ్బ వెంకన్న, మండల రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.



**మిర్యాలగూడ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం వివక్ష వైఖరి చూపడం, రాష్ట్ర ప్రభుత్వం



ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముందుగానే బఫర్ స్టాక్ నిలువ చేసుకోవాల్సినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అలా చేసుకోకపోవడం వల్ల ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని, దీనివలన రైతులు క్యూ లైన్ లో రోజుల తరబడి నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేక ఇండ్లు కోల్పోయి నిరాశరాయులైయారన్నారు. విష జ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. జర పీడితులతో ప్రభుత్వ ఆస్పత్రులు కిక్కిరిసి పోతున్నాయని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా మొబైల్ టీం నుండి ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థలు లేకపోవడం కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దానిని మెరుగు పర్చాలన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల పరిస్థితి అగమ్యా గోచరంగా మారిందని రోజురోజుకు బత్తాయి పంట సాగు తగ్గిపోతుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వం బత్తాయి పంటకు ధర కల్పించకపోవడం, రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతో బత్తాయి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు. బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరుశురాములు, నాయకులు అప్పారావు, నగేష్, పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలి

## ఎమ్మెల్యేకు బాజాపా వినతి పత్రం

డిండి, మేజర్‌న్యూస్ ; డిండి మండల కేంద్రంలో ఎన్నో ఎళ్లుగా వున్న జటిల సమస్య ఐబి భూముల విషయమని, దాన్ని పరిష్కరించి రైతులకు పట్టాలు ఇప్పించాలని బాజాపా ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు వినతి పత్రం అందజేశారు. అదే విధంగా రోడ్డుపై చిన్నచిన్న చితక వ్యాపారాలు చేకుటున్న చిరు వ్యాపారులకు శాశ్వతి పరిష్కారం చూయించాలని కోరారు. అంగడి బాజారులో కొత్తగా నిర్మించిన రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి నిర్మించాలని, గ్రామంలో కోతుల బేడద, కుక్కల బేడదను నివారించాలని, కోరారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలో పరిష్కారం చేస్తామని, రైతులకు పట్టాలు ఇచ్చి తీరుతామని హమినిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజాపా దేవరకొండ నియోజక వర్గ కన్వినర్ ఎటి. కృష్ణ, మాజి ఎమ్పిటిసి రాదికాకృష్ణ, మండల పార్టి అధ్యక్షులు సైద, సాయి గౌడ్, రాఘవేంద్ర, నొముల సాయి, తదితరులు పాల్గొన్నారు.



దాతల సహకారంతో ప్రకాష్‌నగర్

# శ్రీ ఆంజనేయ స్వామి ప్రహరీ గోడ నిర్మాణం ప్రారంభం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణ తొమ్మిదవ వార్డు ప్రకాష్ నగర్ లో శ్రీఆంజనేయ స్వామి ప్రహరీ గొడను దాతల సహకారంతో ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గతంలో దేవాలయాల నిర్మాణం కోసం గుడిని ప్రారంభించి మధ్యలో కొన్ని కారణాల వల్ల విగ్రహ ప్రతిష్టలు జరగలేదు.అక్కడ కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి,దేవాలయ నిర్మాణాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకోవాలని కొంతమంది వార్డు పెద్దలు,యువకులు ముందుకు వచ్చి వారి చేతుల మీదగా ప్రహరీ గోడ నిర్మాణం ప్రారంభించామన్నారు.ఈ యొక్క ప్రహరీ గోడ నిర్మాణ కార్యక్రమానికి పెద్దలు,యువకులు,వార్డు ప్రజలు, ఎవరైనా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు,యువకులు,ఆంజనేయ స్వామి భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : గ్రామాలలో పేరుకపోయిన మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజాపోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అంజలీపురం గ్రామంలోని వార్డులలో వారు సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఒదర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరుగ్యారెంటీలతో పాటు అనేక సమస్యలు మా దృష్టికి వ చ్చాయని వారు తెలిపారు. వ్యవసాయ రూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని, నిరుద్యోగులకు రాజీవ్ యువవికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో వీధికుక్కల బెడదను తగ్గించాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో కొప్పుల నాగమ్మ, షేక్ ఖాసీం, షేక్ సైదా,తేనె సీతారాములు,జిట్టబోయిన అరవిందు,పట్టెటి భాగ్యమ్మ, త్రివేణి, సైదమ్మ,లక్ష్మీ పాల్గొన్నారు.

# అనాధశ్రమంలోని పిల్లలకు దుప్పట్ల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన ఏడిపాల కనకారెడ్డి శ్రీదేవి దంపతుల కుమారుడు శివారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని జపీ్స అనాధ ఆశ్రమంలోని పిల్లలకు రూ12 వేల వ విలువ దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఆకుల రాము మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజులకు తల్లిదండ్రులు ఆడంబరాల కోసం ఖర్చు చేయకుండా సామాజిక కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో భూపతిరెడ్డి, వెంకట్రావమ్మ,శ్రీవాణి, ఆశ్రమ నిర్వాహకులు, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో లోపించిన పారిశుద్ధ్యం

రామన్నపేట,మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రత పాటించాలని ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల తరగతి గదుల ముందే పిచ్చి మొక్కలు పెరగడంతో పాములు,దోమలు,పందులు,కోతులు స్వైర విహారం చేస్తున్నాయి అన్నారు.వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.హెచ్‌ఎం మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సొంత పాఠశాలలోనే ఇంత అధ్వాన్నంగా ఉంటే మిగతా పాఠశాలలను ఎలా కాపాడతారని ప్రశ్నించారు. వెంటనే పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచి పాఠశాలలో నెలకొనివున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు యాదాసు చరణ్, వంగల సాయితేజ, కార్తీక్, సంతోష్, నదీప్ పాల్గొన్నారు.

# షీ టీమ్స్ సైబర్ నేరాల పై అవగాహన సదస్సు




చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గేట్ కళాశాలలో ఎస్పీ కే నరసింహ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు సూర్యపేట డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ షీ టీమ్స్ సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందంతో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోదాడ షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపీఎస్ వారి ఆధ్వర్యంలో షీ టీమ్స్ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీల్లో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సైబర్ మోసగాల వల్ల మోసాలకు గురి కావద్దని బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712686056కి సమాచారం ఇవ్వండి మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని ఆమె తెలిపారు. వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దని వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయొద్దని యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నెలకొవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించవద్దు అని అన్నారు. యువత లోన్ వ్యాప్‌లకు దూరంగా ఉండాలని పుట్టిన తేదీలను ఫోన్ నెంబర్లను ఫార్వార్డ్‌గా పెట్టుకోవద్దని సూచించాడు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన ఫార్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గేట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రామారావు, డాక్టర్ డి.రవీందర్, కోదాడ షీ టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నరేంద్రబాబు, పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య చారి, నాగార్జున, కృష్ణ, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణంలో చెత్తను వెయ్యొద్దు

చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో డంపింగ్ యార్డ్ మాదిరిగా చెత్త డంప్ చేయడం నివారించాలని సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్‌లు డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణం స్థలాన్ని మండల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్‌లు మాట్లాడుతూ లక్షల రూపాయలు ఖర్చు చేసి యువతి యువకులకు ఉత్సాహం కల్పించడం కోసం క్రీడా ప్రాంగణం స్థలాన్ని కెటాయిస్తే నేడు, డంపింగ్ యార్డ్ మాదిరిగా చెత్త డంప్ చేయడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డుకు స్థలం ఉన్నప్పటికీ చెత్త అక్కడ పోయకుండా, ఇక్కడ పోయడం వల్ల లక్షల రూపాయలు వృదా ఖర్చు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు అరూరి శంభయ్య, నాతి వెంకట్రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి నర్సింహా, ఆడపు రమేష్, పాపిరెడ్డి, నర్సిరెడ్డి, కందాటి యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి సమయంలో తను నిద్రించే స్థలం కోసం హత్య

## - నిఘా నేత్రాలలో నిందితుని గుర్తింపు

## - వీడిన సంచలనం హత్య కేసు

నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాత్రి సమయంలో పడుకునే స్థలం కోసం ఇరువురు ఘర్షణ పడి నిద్రిస్తున్న వ్యక్తి తలపై బండరాయితో దాడి చేసి హత్యకు పాల్పడిన నిందితున్ని నిఘా నేత్రాలలో గుర్తించారు. నల్లగొండ నడిబొడ్డులో సంచలనంగా మారిన ఈ హత్య కేసును పోలీసులు 24 గంటల్లో చేదించారు. శుక్రవారంనిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించిన నల్లగొండ1టౌన్ పోలీసులు. నిందితుని బావ బుషిపాక వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన 1టౌన్ పోలీసులు విచారణ చేపట్టారు. కేసు వివరాలను నల్లగొండ డి.ఎస్.పి, కె.శివరాం రెడ్డి వెల్లడిస్తూ నల్లగొండ పట్టణంలో గురువారం అర్ధరాత్రి జరిగిన సంచలన హత్య కేసులో నిందితుడుని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం స్థానికుల సమాచారం మేరకు, ప్రతిక్ రెడ్డి జూనియర్ కాలేజ్ సమీపంలో ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద నిద్రిస్తున్న చింతకింది రమేష్ (40) నాంపల్లి మండలం,వడ్డేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని, కర్ణాటక రాష్ట్రానికి చెందిన సేక్ సిరాజ్ బండరాయితో రమేష్ తలపై బాది హత్య చేశాడు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మూడు బృందాలు నేరస్తుని గుర్తించేందుకు క్లూస్ టీమ్స్ సిబ్బంది సాయంతో నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ లభించిన సమాచారం, ఆధారాలతో, చుట్టుపక్కల సీసీటీవీ ఫుటేజ్‌లతో నేరస్తుడిని గుర్తించడం జరిగింది.ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున రెహమాన్ బాగ్‌లోని ధమాకా బజార్ దగ్గర నిద్రిస్తున్ననిందితుని వన్ టౌన్ పోలీసులు విచారించగా, నేరస్తుడు తాను చేసిన నేరంను అంగీకరించాడు. నేరస్తుడు షేక్ సిరాజ్ నెల రోజుల క్రితం ఇతనికి తెలిసిన హుస్సేన్ అనే వ్యక్తి దగ్గర లారీ క్లీనర్‌గా పని చేస్తూన్నాడు. లోడ్ తీస్కొని నల్గొండ నుండి పోతున్న సమయంలో డ్రైవర్‌తో గొడవ పడడంతో, డ్రైవర్ లారీ నుండి దింపేసి వెళ్ళిపోయాడు. అప్పటి నుంచి నల్గొండ పట్టణంలో ఉంటూ, అన్నపూర్ణ క్యాంటీన్లో రు.5 భోజనం చేస్తూ, చుట్టుపక్కల అడుక్కుంటూ రాత్రి సమయంలో క్యాంటీన్ వద్దే పడుకున్నాడు. ఇదే క్రమంలో గురువారం రాత్రి పడుకునే స్థల విషయంలో



ఇతను పడుకునే స్థలంలో, ఇతని ఫ్లెక్సీపట్టాలో నిద్రిస్తున్న చింతకింది రమేష్‌ని, నేను నిద్రించే స్థలం లో ఎందుకు పడుకున్నావని అడగడంతో మృతుడు రమేష్ తాగిన మైకంలో ఉండి, ఈ స్థలం నీ అయ్యదా..? నువ్వు ఎవడివి నన్ను అడిగేదని గొడవకు దిగి చేతి తో కొట్టి గొంతు పట్టుకొని చంపుతా నని నెట్టేసి బెదిరించగా, అక్కడి నుండి వెళ్ళిపోయి. దీంతో తను తననే తిట్టి, కొట్టినందుకు అవమానంగా భావించి కక్ష్య పెంచుకొని ఎలాగైనా అతనిని ఏదో ఒకటి చేయాలని, గంట తర్వాత మృతుడి వద్దకు వచ్చి, నిద్రిస్తున్నాడని గమనించి పక్కనే ఉన్న మొలదేలిన పదునైన గ్రానైట్ రాయితో రెండు చేతులతో మృతుడి తలపై బలంగా కొట్టి, ఆ రాయిని దొరకకుండా కాలేజీ గోడ వెనకాలో విసిరేసి అక్కడ నుండి పారిపోయాడు. అతడు నేరానికి ప్రయోగించిన బండ రాయిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరచారు. డిఎస్పీ కె.శివరాం రెడ్డి సమక్షంలో 1టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి బృందాలతో 24 గంటల్లో చేదించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నల్గొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి, వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సై వెంకట్ నారాయణ, ఏఎస్ఐ వెంకట్ యాదవ్,సిబ్బంది రబ్బాని, షకీల్, శ్రీకాంత్, శంకర్, జానకి రాములు, సైదులును ఎస్పీఅభినందించాడు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యంపై సిపిఐ ఆగ్రహం

మోటకొండూర్, మేజర్‌న్యూస్ ః మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల పై నిర్లక్ష్యం కొనసాగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. రోగులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు, విషకాటుకు అవసరమైన మందులు అందుబాటులో లేవని, బిపి, షుగర్ చెకప్ చేయకుండానే రోగులను ప్రైవేటు మెడికల్ షాపులకు పంపుతున్నారని విమర్శించారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గాదగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, జీలికపల్లి గణేష్ పాల్గొన్నారు.

### చెరువు కట్ట అలుగులో ఉన్న

# కంప చెట్లను సొంత నిధులతో తొలగించిన గోలి పింగల్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః భారీగా కురిసిన వర్షాలకు వాగులు,వంకలు పొంగిపొర్లి బీబీనగర్ చెరువులోకి చేరుకొని అలుగు పోస్తున్న సందర్భంగా చెరువు కట్ట వెంబడి,అలుగులో ఉన్న కంప చెట్లు,చెత్త చేదారంను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి తన సొంత నిధుల ద్వారా జేసీపీ సహాయంతో శుక్రవారం తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,ఇరిగేషన్ ఎఈ,పంచాయతీ కార్యదర్శి జక్కీర్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంటేష్ గౌడ్,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్‌పంజాల ధనుంజయ్య గౌడ్,నారగోని మహేష్ గౌడ్, ఎండి మోయిన్,ముదిరాజ్ సంఘం నాయకులు నరసింహ, వెంకటేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# తేనేకన్న తీయ్యనిది తెలుగు భాష

## –గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్మన్ బండి వీణ–అనీల్ కుమార్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
తేనేకన్న తీయ్యనిది తెలుగు భాషని, అతి ప్రాచీనమైనది, "దేశభాషలందు తెలుగు లెస్స" అని గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్మన్ బండి వీణ–అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో తెలుగు కవి గిడుగు వెంకట రామామూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవ వేడుకలను విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు పలు వేషధారణలో గిడుగు రామామూర్తి, మొల్ల గురజాడ అప్పరావు, గుర్రం జాషువా, తిమ్మన్న తెలుగు భాష గోప్పతనాన్ని తెలిపారు. గిడుగు రామామూర్తి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా బండి వీణ అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మాతృ భాషను కాపాడుకొవడం ద్వారా సాంస్కృతిక వైవిధ్యంతొ పాటు జీవవైవిధ్యాన్ని కూడా కాపాడు కోవచ్చని అన్నారు. భవిష్యత్ తరాలకు తెలుగు భాషను గర్వకారనంగా మార్చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలొ పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి, అధ్యాపకబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరమర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
మండలంలోని పలు కుటుంబాలను ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీహరి కుమారుడు ఇటివల మరణించగా నివాసానికి వె ళ్ళి శ్రవణ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. పట్టణానికి చెందిన యువజన కాంగ్రేస్ నాయకులు మలిగే మల్లేష్ నానమ్మ ఇటివల మరణించగా నివాసానికి వెళ్ళి ముత్తమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైధ్యులు రాంప్రసాద్ ఇటివల మరణించగా నివాసానికి వె ళ్ళి రాంప్రసాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. పట్టణానికి చెందిన కాంగ్రేస్ నాయకులు చెరుకు లింగస్వామి తండ్రి యాదయ్య ఆనారోగ్యానికి గురి కావడంతో నివాసానికి వెళ్ళి పరమర్శించారు. వ్యక్తిగత క్యాంపుకార్యలయంలో రీజినల్ రింగ్ రోడ్డు బాధితులు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసారు.

# శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయి

## –గ్రీన్ గ్రోవ్ పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః
శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని, మేజర్ ద్యాన్ చంద్ స్పూర్తిని కునికి పుచ్చుకోవాలని గ్రీన్ గ్రోవ్ పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి ఆకాంక్షించారు. పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ద్యాన్ చంద్ చిత్ర పటానికి పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి పూలమాల వేసి నివాళ్ళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ.. శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని, మేజర్ ద్యాన్ చంద్ స్పూర్తి ని కునికి పుచ్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

సూర్య



# ఎస్సెస్పీ కాల్వను పూడ్చివేసిన మెపో్కో కంపెనీ

## – రైతుల పంటలకు పెనుముప్పు – రైతుల ఫిర్యాదుల పై కలెక్టర్ కార్యాలయం ఆదేశాలు

## – 20 రోజులుగా చర్యలు తీసుకోకపోవడంతో రైతుల ఆగ్రహం



చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ది మెటల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ (మెపో్కో)కంపెనీ వారు చింత్రియాల మేజర్ –5ఆర్ మైనర్ కాల్వను పూడ్చివేసి గోడలు నిర్మించడంతో వర్షపు నీరుసరిగా పారక పొలాలు ముంపులో మునిగిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు గత 20 రోజుల క్రితమే దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయ ఆదేశాలు ఈ విషయంపై రైతు దేవిరెడ్డి లక్ష్మారెడ్డి సమర్పించిన పిటిషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్‌నం దలాల్ పవార్ హుజూర్‌నగర్ ఆర్డీవోకు లేఖ రాసి మెపో్కో కంపెనీ మండల కేంద్రంలో నిర్మాణాలు చేస్తూ చింత్రియాల మైనర్ కాల్వ సర్వేనెం. 488 పూడ్చివేసింది. అంతేకాకుండా బలవంతంగా భూములు సొంత చేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆదేశాలు ఉన్నాయి. ఈ విషయంలో తక్షణ విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని ఆదేశించినారు.

**చర్యలు తీసుకపోవడంతో రైతుల ఆగ్రహం**

కలెక్టర్ కార్యాలయం నుండి స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికి ఇప్పటి వరకు ఎటువంటి చ ర్యలు తీసుకోకపోవడంతో రైతులను మరింత ఆగ్రహానికి గురిచేస్తుంది. మా పొల్లాల్లో పంటలు నీటిలో మునిగి పోతున్నాయి. అధికారులు కంపెనీకి మద్దతు ఇస్తూ మా సమస్యలను పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

**రైతుల డిమాండ్**

కలెక్టర్ స్పందించి వెంటనే కాలువలోని అడ్డంకులను తొలగించి నీరు పారేలా చర్యలు తీసుకోవాలని లేనియెడల ఈ సీజన్ పంట నాశనమవుతుందని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అభ్యంతరాలు స్వీకరించండి

## ఎమ్మెల్యే కుంభం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం వేగవంతం చేసిన క్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పంచాయతీల్లో ఓటర్ల జాబితా సవరణకు షెడ్యూల్ విడుదల చేసిందని ఆ లిస్టును సేకరించి వెంటనే గ్రామల్లోని ఓటర్ల జాబితాలో ఉన్న అభ్యంతరాలను గుర్తించాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్రజల్లోకి దూసుకెళ్లి, మరోసారి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలను ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త, నాయకులు ఓటరు జాబితా సేకరించి, గ్రామస్థాయిలోనే పరిశీలించాలన్నారు. ఆగస్ట్ 30వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

### అసెంబ్లీ సమావేశం నేపథ్యంలో

# ప్రజలు బిఆర్ఎస్ తలుపు తడుతున్నారు

## మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఉద్యోగులు భృతి కోసం, నిరుద్యోగులు జాబ్ క్యాలండర్ కోసం, విద్యార్థినులు స్కూటీల కోసం, రైతులు రుణమాఫీ, రైతు భరోసా, యూరియా, కరెంటు కోతలపై మమ్ములను అసెంబ్లీలో అడగమని కోరుతున్నారని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదలపై ప్రభుత్వానికి సోయి లేదని విమర్శించారు. సీఎం పాత పద్ధతుల్లోనే రోత మాటలు మాట్లాడుతున్నాడని, మంత్రులకు రివ్యూ చేయాలనే సోయి లేదన్నారు. గోదావరి, కృష్ణాలో వందల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుందని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయసముద్రం రెజర్వాయర్లలో నీరు లేదని, జిల్లా మంత్రికి ఇప్పటికే సోయి లేదు. భారీ వర్షాలు, మరోవైపు యూరియా కోసం రైతుల పడిగాపులు కాస్తున్నారన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అన్నారు. కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో పెడితే మాకేం ఇబ్బంది లేదు, ఒరిజినల్ నివేదికను బహిరంగ పర్చాలని మేమే డిమాండ్ చేస్తున్నమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మోసం బైట పడటంతో, మరో డ్రామాకు తెర లేపుతున్నారని దుయ్యబట్టారు. హైకోర్టు మూడు నెలల టైమ్ ఇస్తే, రెండు నెలలు నిద్రపోయి, ఇప్పుడు హడావుడి చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నికల కమిషన్ దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. వర్షాలు, వరదలు వస్తుంటే సమగ్రంగా లేని ఓటర్ లిస్ట్‌లను పెట్టి గందరగోళం చేస్తున్నారు. అన్ని ఓటర్ లిస్టు గ్రామాల్లో బహిరంగపర్చాలని డిమాండ్ చేశారు. అభ్యంతరాలన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలి ఆయన కోరారు.

# నేరుగా ప్రజా సమస్యలు తెల్సుకోవడమే జనహిత కార్యక్రమం మార్నింగ్ వాక్

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్







డిండి, మేజర్‌న్యూస్ ; గ్రామాల్లో ప్రజా సమస్యలు నేరుగా తెల్సుకోవడం కోసమే ఈ జనహిత మార్నింగ్ వాక్ కార్యక్రమమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆయన శుక్రవారం డిండి మండల కేంద్రంలో జనహిత కార్యక్రమంలో భాగంగా డిండి గ్రామంలో వివిద శాఖల అదికారులు ప్రజా ప్రతినిదులతో కలిసి పర్యటించారు. మెదటగా ఎస్సీ కాలనీలో పర్యటిస్తు బూషిపాక లింగమయ్య ఇంటికి వెల్లారు. అతను వున్న ఇంటి దీన పరిస్తితిని పరిశీలించి అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే ఇందిరమ్మ ఇల్లును మంజూరి చేయించారు. అనంతరం గ్రామంలో కాలినడకన పోతు అనేకమంది గ్రామస్తులను కలిసి వారి సమస్యలను తేల్సుకున్నారు. డ్రైనేజి, ఇంటినిర్మాణానికి ఇసుక ఇబ్బంది వుందని, సిసి రోడ్డు సౌకర్యం కల్పిసంచాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. గ్రామానికి 12 లక్షల రుపాలయలతో మంజూరైన అంగన్‌వాడి భవణానికి శంఖుస్తాపన చేశారు. అనేక చోట్ల ఇందిరమ్మ ఇండ్లు మంజూరై బేస్‌మెంటు వరకు నిర్మానాలైన వాటిని పరిశీలించారు. కొత్తగా ముగ్గు పోసుకుంటున్న వారి ఇండ్ల వద్ద భూమిపూజ చేశారు. గ్రామంలో అర్ధాంతరంగా ఆగిపోయిన చేన్నకేశ్వారాలయం అభివృద్ధికి తన వంతు సాహాయం చేస్తానని హామినిచ్చారు. ఎండోమెంటు శాఖకు పోన్ చేసి గుడి నిర్మాణానికి ఎస్టిమేట్ వేయాలని కోరారు. వచ్చేనేల మూడవ తేదిన ఇక్కడే వుంటానని ఎస్టిమేట్ అదికారులను రావాలని ఆదేశించారు. గ్రామంలో దాదాపుగా అన్ని వాడలు తీరిగి ప్రజల సమస్యలను తెల్సకున్నారు, కొన్ని సమస్యలను వెంటనే పరిస్కారం చేయడం జర్గింది. గ్రామంలో ఎక్కడ వర్షంపునీరు, మురికి నీరు నిల్వవుండకుండ పెద్ద ఎత్తున ఒక డ్రైనేజి వ్యవస్తను నిర్మించాడానికి సర్వేనిర్వహించి ఎస్టిమేట్ వేయాలని పిఆర్ ఎఇ ని, గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతు, గ్రామంలో ఎన్నికల వేల వున్న సమస్యల్లో 30 శాతం తీర్చానని , మిగతా వాటని సైతం తీర్చుతానని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు , పేన్షన్ ఇచ్చి తీరుతామని ప్రజలు ఎవరు ఆందోళన పడవద్దని అన్నారు. అర్హత కల్గివుంటే వంతులవారిగా తప్పకుండా ఇల్లు వస్తుందని ఇచ్చే బాద్యత నాదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రమణా రెడ్డి, డిఎల్‌పిఓ శంకర్ నాయక్,ఇరిగేషన్ ఇఇ ఎలమందయ్య, తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎమ్‌డిఓ వెంకన్న,ఇరిగేషన్ డిఇ శ్రీనివాస్, దేవరకొండ మార్కెట్ కమిటి చేర్మేన్ జమున మాదవ రెడ్డి, డిండి మర్కేట్ కమిటి డైరేక్టర్ కృష్ణారావు, సిసి బాంక్ చేర్మేన్ టి. నాగార్జున్ రెడ్డి, మండల వ్వవసాయాధికారిణి రహెన,పిఆర్ ఎఇ విజయ్ కుమార్, మండల విద్యుత్ అదికారి హస్లామ్, పంచాయితి కార్యదర్శి జంగయ్య, నాయకులు సిరాజ్‌ఖాన్, యాదగిరి రావు, మాదవ రెడ్డి, మండల నాయకులు డిండి బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి. వెంకటేశ్వేర రావు, మండల పార్టి అధ్యక్షులు రాజేష్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రేస్ యూత్ కార్యదర్శి జర్పుల ల క్ష్మి తిరుపతి నాయక్, భాస్కర్ రెడ్డి, నాగేశ్వర రావు, నల్లవెల్లి ధామోదర్ రెడ్డి,డిండి మశ్చ్యకార సోసైటి చేర్మేన్ మేకల కాశన్న, లక్పతి నాయక్ ,రేఖ్యానాయక్, బాద్యనాయక్, లోక్యా నాయక్, భీముడు నాయక్, కలీమ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్, సాలయ్య, ప్రవీన్ రెడ్డి, సిపిఐ నాయకులు టి. బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, శైలేష్, ఎమిరెడ్డి లక్ష్మమమ్మ, రవినాయక్, దామెదర్ రావు, కోటయ్య, రాంరెడ్డి, గ్రామస్తులు అదికారులు తదితరులు పాల్గోన్నారు.